01-01PgPg3exHMNWJQE:Layout 1 01/01/23 11:50 PM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
అనంతపురం fb.com/vaartha
PUBLISHED FROM ANANTAPUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
1-1-2023 ఆదివారం సంపుటి : 28 సంచిక : 332, పేజీలు : 08+4 వెల : 8.00

సంక్రాంతి సందర్భంగా 16 ప్రత్యేక రైళ్లు 2వ


మాజీ పోప్ బెనెడిక్ట్ కన్నుమూత



శుభాకాంక్షలు

2023 కొత్త సంవత్సరం సందర్భంగా మా పాఠకులు, ప్రకటన కర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా॥గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్



## గమనిక

నేటి సంచికతో ఆదివారం అనుబంధం బదులుగా 'వార్త' 2023 క్యాలెండర్ అందుకోండి.

-సర్క్యులేషన్ మేనేజర్

# పల్లె జీవనంలో కొత్త ప్రగతి

## • వ్యవసాయ సంస్కరణలతో వినూత్న మార్పులు • మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉత్పత్తుల ధరలపై అవగాహన: సిఎం జగన్



**విజయవాడ.డిసెంబరు31.ప్రభాతవార్తప్రతినిధి:** పల్లెల్లో జీవనంలో వినూత్నమైన మార్పులు తీసుకుని వచ్చామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.ప్రభుత్వం వ్యవసాయరంగంలో తీసుకుని వచ్చిన సంస్కరణలు నూతన క్రాంతిని తీసుకుని వచ్చాయన్నారు. వ్యవసాయ రంగంలో అనుహ్యఫలితాలను సాధిస్తున్నామన్నారు. ఈ దృక్పథంతోనే గ్రామాల్లో సేంద్రియ వ్యవసాయ విధానాలకు తోడుగా ఆధునీక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. డిజిలిటల్ విధానంలో వ్యవసాయరంగంలో మంచిఫలితాలు వస్తా యన్నారు. మల్టీ పెసిలీటీ సెంటర్లు పేరుకు తగినట్లుగా అన్ని రీతుల్లోను రైతులకు ఉపకరిస్తా యన్నారు. పల్లెలో వస్తున్న మార్పులపై సిఎం జగన్ అధికారుల నుంచి తాజా సమాచారాన్ని తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు.ఈ సందర్భంలోనే ఆయన వ్యవసాయం, ఆధునీకరణ, ఈ-క్రాప్ విధానం తదితరంశాలపై ప్రభుత్వం రాష్ట్రంలో పలు పథకాలను అమలు చేస్తోంది.ఆయా శాఖల ఉన్నతాధికారులకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి కీలకాదేశాలు ఇచ్చారు.ఈ పథకాలకు రైతుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. సమాచార శాఖ అందించిన వివరాలను అనుసరించి సిఎం జగన్ పలు మార్గదర్శకాలను చేస్తూ మేలైన వ్యవసాయానికి అవసరమైన అన్ని వసతులను ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఉంచుతుందన్నారు.

కియోస్క్‌లో ఆర్డర్ చేయగానే 48గంటల్లోగా ప్రభుత్వం నిర్ధారించిన ఎరువులు,పురుగు మందులు అందిస్తామని వెల్లడించారు. ఈ-క్రాప్ చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రతి పల్లెలో గ్రామ సచివాలయం ఏర్పాటుతో పాటుగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. ఈ బహుళార్థక ప్రయోజిత కేంద్రాలతో పాటుగా పంట కొనుగోళ్ల ఏర్పాటు చేసామని తెలిపారు.దాదాపు ప్రతి గ్రామంలో పంటల నిల్వకు గిడ్డంగులు, కోల్డుస్టోరేజీలు, శీతల గదులు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. పథ కాలపై వివిధ వర్గాలనుంచి ఫీడ్ బ్యాక్‌ను సరైనసమయంలో ప్రభుత్వానికి అందిం చేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. యాఎ ద్వారా రైతు భరోసా కేంద్రాల ≫2

# పెంచిన పెన్షన్‌తో ఊరట


## పేదల కళ్లలో విరిసిన ఆనందం: మంత్రి ముత్యాల నాయుడు



**విశాఖపట్నం, డిసెంబరు 31, ప్రభాత వార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆరోజు ఇచ్చిన మాట అయిన పెన్షన్ మొత్తాన్ని క్రమంగా మూడు వేలవరకు పెంచుకుంటూ పోతామని మాటకుకట్టుబడి అందులో భాగంగా మరోమారు ఈ నూతన సంవత్సరం శుభదినాన పింఛను మొత్తాన్ని రూ. 2,500 నుంచి 2,750 పెంచి డిసెంబరు 2022 విడు దల జనవరి 2023 నుంచి చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ రోజు శుభదినం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నవ రత్నాలలో భాగంగా ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి పింఛను మొత్తాన్ని పెంచి జనవరి 1వ తేదీ నుంచి ఇస్తున్నారు. అంతేకాకుండా 2023 జనవరి నెల నుంచి కొత్తగా 2, 31,463 మందికి పెన్షన్‌లు మంజూరు చేసాం దీనికై 64.69 కోట్లు అదనంగా ఖర్చు పెడతున్నాం వీరితో కలిపి జనవరి నెల నుంచి 64.06 లక్షల పెన్షనర్‌లకు రూ. 1765 కోట్లు ఖర్చుపెడుతున్నాము. తన సంక్షేమ పాలనలో భాగంగా రాష్ట్రంలో పేదలకు రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దన్నగా ఈరోజు హామీ ఇచ్చిన పెన్షన్ పెంపును అమలు చేస్తున్నారు. దీనిలో భాగస్వామిగా గౌరవ ముఖ్యమంత్రి నాయకత్వంలో ఉపముఖ్య మంత్రిగా గర్వపడుతున్నాను.

ఒక్కసారి గత ప్రభుత్వంలో పెన్షన్ పంపిణీ చూస్తే కేవలం 39 లక్షల మందికి మాత్రమే పెన్షన్స్ ఇచ్చేవారు. ఎన్నికలు ఆరు నెలల ముందు వరకు వేయి రూపాయలు పింఛను ఇచ్చేవారు గత ప్రభుత్వంలో పెన్షన్స్ అరకొరగా అంతంత మాత్రంగా అదీ బకాయిలతో పెన్షన్లు ఇచ్చేవారు. ఆ అరకొర పెన్షన్స్ అందుకోవడానికి ఆత్మాభిమానాన్ని చంపుకొని వృద్ధులు దివ్యాంగులు రోజుల తరబడి చేంతాడంతా క్యూలైన్లలో నిలబడి పెన్షన్ తీసుకునేవారు జనవరి 1 నుంచి వైఎస్సార్సీ పెన్షన్ కానుకన పంపిణీకి సర్వం సిద్ధం పెన్షన్ మొత్తం రూ. 2500 నుంచి 2,750కి పెంచి ఈ జనవరి నెల నుంచి కొత్తగా 2,31463 మందికి పెన్షన్‌లు పంపిణీ చేశారు. జనవరి 1వ తేదీ నుంచి జనవరి 7వ తేదీ వరకు పెన్షన్ వారోత్సవాలు రాష్ట్ర ముఖ్యమంత్రి రాజమండ్రిలో పెన్షన్ వారోత్సవాలలో పాల్గొంటారు. 64,06 లక్షలమంది వాలంటీర్ల ద్వారా ఇంటింటికి పెన్షన్ పంపిణీ, ఆర్‌బిఐఎస్ ద్వారా పెన్షనర్ల ఫేషియల్ అథెన్టికేషన్ లబ్ధిదారులకు బయోమెట్రిక్ ఐరిస్ విధానం, డిఆర్‌డిఏ కాల్‌సెంటర్ల ద్వారా పర్యవేక్షణ వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద మన ముఖ్యమంత్రి ఆరోజు ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్ మొత్తాన్ని క్రమంగా మూడువేల వరకు పెంచుకుంటూ పోతామని తెలియజేసి నట్టుగానే ఇచ్చిన మాట ప్రకారం మరో మారు ఈ నూతన సంవత్సర శుభాధినాన, ప్రస్తుతం ఇస్తున్నారు.

రూ. 2500/-కి అదనంగా మరో రూ. 250/- పెంచి మనందరి ప్రియ తమ ముఖ్యమంత్రి అవ్వ తాతలాకు అక్కచెల్లమ్మలకు మొత్తంగా రూ.2,750/-లకు పెంచి, పెన్షన్‌తో 64,06 లక్షల మంది లబ్ధిదారు లకు రూ. 1765/-కోట్ల వ్యయంతో పెన్షన్ల పంపిణీకి ప్రభుత్వం సర్వం సిద్ధం చేసినట్టు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచాయితీరాజ్ శాఖ ఉపముఖ్య మంత్రి బూడి ముత్యాలనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ నెల పెన్షన్ మొత్తాల జనవరి 1వ తేదీన నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దే వారి చేతిక అందించాలన్నా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంకల్పంలో భాగంగా అధికార యాంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్టు వెల్లడించారు. నూతన సంవత్సరం జనవరి 1వ తేదీ ఆదివారం తెల్లవారుజాము నుంచే వాలంటీర్లు పెన్షన్‌లకు పెంచిన పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని అన్నారు. ఈ మేరకు పెన్షన్ల కోసం ప్రభుత్వం రూ. 1,765/- కోట్ల రూపాయలను ఇప్పటికే విడుదల చేసిందని తెలిపారు. ఈ మొత్తాలను గ్రామ వార్డు ≫2



అమలాపురంలో శనివారం జరిగిన సమావేశంలో గిడుగు తదితరులు

# 26 నుండి కాంగ్రెస్ గ్రామాల బాట

## సబ్‌ప్లాన్‌ను మరో పదేళ్లు పొడిగించాలి: పిసిసి చీఫ్ గిడుగు

**అమలాపురం, డిసెంబరు 31, ప్రభాతవార్త:** చేయి చేయి కలుపుదాం...కాంగ్రెస్‌పార్టీని బలపరుద్దాం.. అంటూ రెండు నెలలు గ్రామాల బాట పడతా మంటూ పిసిసి ఛీఫ్ గిడుగు రుద్రరాజు ప్రకటిం చారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో శనివారం జరిగిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 26 నుండి మార్చి 26 వరకు రెండు నెలలు పాటు గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తామన్నారు.ఈ సమావేశంలో కార్యకర్తలకు దిశానిర్ధేశం చేస్తూ పలు అంశాలను ప్రస్తావించారు. గ్రామస్థాయిలో కూడా అందరం కష్టించి పనిచేద్దా మని, పనిచేయని వారి స్థానంలో కొత్త వారికి అవకాశం కల్పిద్దామని, తప్పుకున్నవారికి కూడా మరో పదవి కట్టబెడదామని వివరించారు. ఇకముందు పార్ట్‌టైం సేవలు కాదని, 24 గంటలు పార్టీ అభివృద్ధి కోసం పని చేసేవారికే అవకాశం ఉంటుందని వివరించారు.నాగ్‌పూర్‌లో జరిగిన ఎఐసిసి సమావేశంలో పిసిసిలో క్రొత్త వారికి, యువకులకు అవకాశం ఇవ్వాలని ≫2

# సిఐడి చీఫ్‌కు డిజిగా పదోన్నతి

**విజయవాడ,డిసెంబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** సిఐడి చీఫ్ పివి సునీల్‌కుమార్‌కు డీజీగా పదోన్నతి లభించింది.దీంతో ఆయన డీజీ హోదాల సీఐడీ చీఫ్‌గా కొనసాగుతారు.పీవీ సునీల్‌తో పాటు, కేంద్ర సర్వీసులో ఉన్న అమిత్‌గార్గ్,మహేష్ దీక్షిత్‌లకు కుడా డీజీలుగా ప్రమోషన్ దక్కింది. శ్యాంసుందర్, త్రివిక్రమ్ వర్మ, పాలరాజ్‌లకు డీజీలుగా కోయ ప్రవీణ్, భాస్కర్ భూషణ్, అమ్మిరెడ్డిలకు డీఐజీలుగా పదోన్నతి లభించింది. వీరు ప్రస్తుతం కేంద్ర సర్వీసుల్లో ఉన్నట్లు సమాచారం.పదోన్నతి లభించిన సందర్భంగా సుశీల్‌కుమార్ సీఎం జగన్‌మోహనరెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలుసుకున్నారు.తనకు పదోన్నతిని కల్పించినందుకు కృతజ్ఞ తలు తెలిపారు.బాధ్యతాయుత్తంగా విధులు నిర్వహించాలని సీఎం జగన్ ఆయనకు ఉదో ్బదించి,అభినందించారు. సిఐడి చీఫ్ పివి సునీల్‌కుమార్‌గానే ఇకపై డిఐ హోదాలో కొనసాగుతారు.

# 'వైకుంఠ' దర్శనాలకు తిరుమల సిద్ధం

## రేపు తెల్లవారుజాము నుండి అనుమతి
## అందరికి మహాలఘునే..
## నేడు భారీగా రానున్న ప్రముఖులు



**తిరుమల, డిసెంబరు 31, ప్రభాతవార్తప్రతినిధి:** వైష్ణవాలయాలలో పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠద్వార ప్రవేశానికి తిరుమలేశుని ఆలయంలో తిరుమల తిరుపతిదేవస్థానం సకల ఏర్పాట్లు చేపట్టింది. ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత సోమవారం వేకువజామున 1.30గంటల తరువాత వైకుంఠద్వారాలు తెరచి 2గంటలకు రాజ్యాంగ హోదాలోని ప్రముఖులుకు, ప్రజాప్రతినిధులకు దర్శనం చేయిస్తారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే టిటిడి అధికారులకు ప్రముఖుల రాక జాబితా అందింది. ప్రముఖులకు ఒక్కొక్కరికి రెండు గదులు కేటాయించేలా కార్యాచరణ సిద్ధం చేశారు.

టిటిడి ఇన్‌ఛార్జి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ వీరబ్రహ్మం స్వయంగా ఈ ఏర్పాట్లనుపర్యవేక్షిస్తున్నారు. అందరికీ సంతృప్తికరంగా వసతి, వైకుంఠ ద్వార దర్శనం చేయించేందుకు అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. సామాన్యభక్తులు కూడా భారీగానే రోజుకు 50వేల టోకెన్లు పొంది తిరుమలకు చేరుకోనుండటంతో అసౌకర్యాలు లేకుండా చూస్తున్నారు. అదనపు క్యూలైన్లలో, వైకుంఠం క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు. కాఫీ, పాలు, టీ, అల్పాహారం అందిం చేలా శ్రీవారి సేవకులను నియమించారు.

జనవరి 2వతేదీ నుంచి 11వరకు అందరికీ మహాలఘులోనే వైకుంఠ ద్వార దర్శనాలు చేయిస్తారు. రోజుకు 80వేలమంది భక్తులకు దర్శనం చేయించాలని నిర్ణయించారు.పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు వచ్చే భక్తులు తప్పనిసరిగా మాస్క్ ధరించి, కోవిడ్ నెగిటివ్, వ్యాక్సినేషన్ సర్టిఫికెట్‌తో రావాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. ఇదిలా ఉండగా నేటి అర్ధరాత్రి తరువాత 2023 నూతన ఆంగ్ల సంవత్సరం జనవరి 1కి స్వాగతం పలుకుతూ అంతా మంచి జరగాలని ఆకాంక్షిస్తూ తిరుమలకు చేరుకున్న ప్రముఖులు కూడా వెంకన్నను దర్శించుకోనున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు చెందిన హైకోర్టు న్యాయమూర్తులు, ఆయా రాష్ట్రాల మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతి నిధులు తిరుమలలో ఉన్నారు. యధావిధిగా ఆదివారం ఉదయం అందరికీ విఐపి బ్రేక్‌లో వెంకన్న దర్శనం చేయించి ఆ తరువాత సర్వదర్శనం అనుమతిస్తారు.

# నేతల్లో కొత్త ఆశలు

## ఎవరి ఊహల్లో వారు
## ఆశల పల్లకిలో అభ్యర్థులు
## 2023లో మంచి జరగాలని ఆశాభావం



**అనంతపురం, డిసెంబరు 31 ప్రభాతవార్త బ్యూరో :** ఎన్నికలు ముంచుకొస్తు న్నాయి. ముందస్తుగా ఎన్నికలు వస్తాయో లేదో గాని ఇప్పుడే ఎన్నికలకు పోతున్నట్లుప్రధాన రాజకీయ పార్టీలైన వైఎస్సార్సీ, టిడిపిలు ప్రజల ముందుకు వెళ్తున్నాయి. గడపగడపకు ప్రభుత్వం పేరుతో వైఎస్సార్సీ ప్రజా ప్రతినిధులు ప్రజల మన్ననలు పొందేందుకు ఇంటింటా తిరుగుతుంటే.. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం పేరుతో టిడిపి నేతలు కూడా ప్రజల ముందుకు వెళ్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీలు పోటాపోటీగా విమర్శలు, ప్రతి విమర్శలు చేస్తూ ప్రజలకు దగ్గరయ్యేందుకు యత్నిస్తుంటే.. జనసేన, బిజెపి, సిపిఐ, సిపిఎంలు కూడా తమదైన శైలిలో ప్రజల ముందుకు వెళ్తున్నాయి. పాత సంవత్సరం 2022కు వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరం 2023కి స్వాగతం పలుకుతూ ఆదివారం తెల్లవారు జామునే న్యూ ఇయర్‌లోకి ప్రవేశిస్తున్నాం. కొత్త సంవత్సరంలో అందరి జీవితాలు బాగుండాలని ఎవరికి వారు పూజలు, వ్రతాలు చేయడంతోపాటు ఒకరినొకరు ఆశల పల్లకిలో ఊగుతున్నారు. రాజకీయ పార్టీల నేతలు కూడా కొత్త కొత్త ఆశలతో న్యూ ఇయర్‌పై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 శాసనసభ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాలకు టికెట్టు ఆశించిన అభ్యర్థులకు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు న్యూ ఇయర్ ఒక పరీక్ష కాలమే అని చెప్పవచ్చు.

2024 ప్రారంభంలో ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నప్పటికీ 2023 సంవత్స రంలోనే వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులకు టికెట్లు దక్కుతాయా లేదా అన్నది తేటతెల్లమయ్యే అవకాశం ఉంది. 2019లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలతోపాటు 12 శాసనసభ స్థానా లను వైఎస్సార్సీ చేజిక్కించుకుంది. కేవలం హిందూపురం, ఉరవకొండ శాసన సభ స్థానాలు మాత్రమే టిడిపి చేజిక్కించుకుంది. రాబోయే శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో వైఎస్సార్సీ, టిడిపి నువ్వా నేనా అన్న రీతిలో తలపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత ఎన్నికల తరహాలోనే వైఎస్సార్సీ అభ్యర్థులు ఏక పక్షంగా మెజార్టీ స్తానాల్లో గెలిచే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. పలు స్థానాల్లో టిడిపి గట్టిగా పోటీ ఇస్తూ తలపడే అవకాశం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఎన్నికల్లో వైసీపీ ఒంటరిగానే బరిలో దిగే అవకా శాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాల్లోని 14 శాసనసభ స్థానాల్లోనూ ≫2



బాధితురాలి కుటుంబాన్ని పరామర్శిస్తున్న చంద్రబాబు

# మృతురాలి కుటుంబాన్ని ఆదుకుంటాం

## పోలీసుల వైఫల్యం వల్లే కందుకూరు ఘటన: చంద్రబాబు

**కొండపి, డిసెంబరు 31,ప్రభాతవార్త :** ఇటీవల కందుకూరులో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్య క్రమం సభ సందర్భంగా జరిగిన ప్రమాదంలో మృతిచెందిన కొండపి మండలం పెట్లూరు గ్రామ నివాసి ఈదుమూడి రాజే శ్వరి కుటుంబాన్ని అన్ని విధాలుగా టిడిపి పార్టీ ఆదుకుంటుం దని మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. శనివారం సాయంత్రం పెట్లూరులోని మృతిచెందిన రాజేశ్వరి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అనంతరం గ్రామ నడిబొడ్డులో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కందుకూరులో జరిగిన కార్యక్రమంలో విషాధ కర సంఘటన జరగడం దురదృష్టకరమని, ఇది ఈ సంఘట నకు పోలీసుల వైఫల్యమే కారణమని ఆయన తెలిపారు. టిడిపి పార్టీ సభ్యులు అంటే ఒకే కుటుంబం సభ్యులు అని, కుటుంబ సభ్యులను కోల్పోయామన్న ≫2

# ఆఫీసుకు లేటయితే వేతనాల్లో కోత

## రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**విజయవాడ,డిసెంబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** ఆఫీసులకు ఆలస్యంగా వచ్చే ఉద్యోగులందరికి వేతనాల్లో కోత విధిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. నిర్లక్ష్యానికి, సమయపాలన పాటించని ఉద్యోగులకు చెక్ పెట్టేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఆ ఉత్తర్వుల ప్రకారం కార్యాలయానికి 10 నిమిషాలు ఆలస్యంగా వచ్చే ఉద్యోగు లందరికి జీతంలో కోత విధిస్తారు.తాజా ఉత్తర్వులపై ఉద్యోగ సంఘాలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసాయి. ప్రభుత్వం ఇప్పటికే అన్ని కార్యాలయాల్లో బయోమెట్రిక్ విధానం స్థానంలో ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని అమలు చేయడం ప్రారంభించింది. ఇప్పుడు ఆలస్యంగావచ్చే వారికి జీతాలు తగ్గించడం అంటే ఉద్యోగులను ఇబ్బంది పెట్టడమేనని ఉద్యోగ సంఘాల నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. తమ సహోద్యోగుల్లో కొద్దిమంది ఎలాంటి సమయ వ్యవధి లేకుండా పనిచేయాల్సి వస్తోందని వారువాదించారు. ఇకపోతే గూగుల్ ప్లే స్టోర్‌లో ముఖ ఆధారిత హాజరు నమోదు కోసం ప్రభుత్వం కొత్త యాప్‌ను అమలులోకి తీసుకుని వచ్చింది. 2023 జనవరి1 నుంచి యాప్ ద్వారా మాత్రమే హాజరు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

# ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

## - నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త
ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమద్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో జనవరి 2వ తేదిన ముక్కోటి ఏకాదశికు సంబంధించి ఏర్పాట్లను కదిరి ఎమ్మెల్యే డా.పివి సిద్దారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కదిరి నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కొత్త సంవత్సరం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలంతా సుఖసంతోషాలతో మెలగాలని నరసింహస్వామిని వేడుకున్నామన్నారు. ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో లక్షలాది మంది భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నందున ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేపట్టాలనిపోలీసు అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ గోపాల కృష్ణ, ఈఓ పట్టెం గురుప్రసాద్, కమిటీ సభ్యులు రవీంద్రారెడ్డి, అశ్వర్థ నారాయణ, గంగాధర, పోలీసు అధికారులు మున్సి పల్ అధికారులు పాల్గొన్నారు.


ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

# హ్యాండ్‌బాల్ అండర్-19లో విజయం సాధించిన అనంత జట్టు

కదిరి టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త
మండల పరిధిలోని ఎరుకుల వాండ్లపల్లి సమీపంలోని హరీష్ పాఠశాల మైదానంలో శనివారం హ్యాండ్‌బాల్ అసోషియేషన్, హరీష్ పాఠశాల యాజామాన్యం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా రాష్ట్రస్థాయి అండర్ -19 హ్యాండ్‌బాల్‌టోర్నమెంట్లు జరుగుతున్నాయి.
ఈ నేపథ్యంలో శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అనంతపురం, కర్నూలు జట్లు తలబడ్డాయి. మొదటి మ్యాచ్ టైగా నిలవగా, తరువాత జరిగిన మ్యాచ్‌లో ఒక గోల్ తేడాతో కర్నూలుపై అనంతపురం ఘన విజయం సాధించింది. అనంతపురం బాలికల జట్టు విన్నర్‌గా గెలవడంతో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బ్రేక్ ఇన్స్‌పెక్టర్ వరప్రసాద్ వారికి ట్రోఫీ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 50 సంవత్సరాలచరిత్రలో మొట్టమొదటి సారిగా హరీష్ స్కూల్‌లో హ్యాండ్‌బాల్ పోటీలు నిర్వహించడం ఎంతో హర్షించ దగ్గ విషమన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు ఓటమిని స్పోర్టివ్‌గా తీసుకోవాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లోకూడా రాణిస్తే విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి అవకాశం ఉంటుందన్నారు. అనంతరం రాష్ట్ర హ్యాండ్ అసోషియేషన్ సభ్యులు ప్రిన్సిపాల్ కిరణ్‌తోపాటు ఎంవిఐను దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్ బాల్ కమిటీ సభ్యులు ముస్తఫా కమల్‌బాషా, ప్రసన్నకుమార్, ఖాదర్‌వలి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


హ్యాండ్ బాల్ విజేత అనంతజట్టుకు ట్రోఫీ అందజేస్తున్న బ్రేక్ఇన్స్‌పెక్టర్ వరప్రసాద్

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపిడిఓ రామానాయక్


వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపిడిఓ రామానాయక్

తలుపుల. డిశెంబర్ 31 ప్రభాతవార్తః
మండలకేంద్రంలోని స్థానిక మండలపరిషత్ కార్యాలయం నందు వార్త క్యాలెండర్‌ను ఎంపిడిఓ రామానాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ వార్తా పత్రిక నిజాన్ని నిర్భయంగా వెలికి తేసే పత్రికగా వెలుగొందుతోందన్నారు. గత 26 సంవత్సరాల నుంచి ప్రజల మన్ననలు పొందుతూ ముందుకు పోతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ మోహన, జూనియర్ అసిస్టెంట్ సిద్దిక్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ట్యాబ్‌ల పంపిణీ


తలుపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న దృశ్యం

తలుపుల, డిశెంబర్31, ప్రభాతవార్తః
మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు సురేష్‌బాబు ఆద్వర్యంలో 8వ తరగతి చదువుతున్న పిల్లల విధ్యార్థుల తల్లితండ్రులకు ట్యాబ్‌ల పంపిణీ చేశారు. అదే విదంగా జిల్లాపరిషత్ పాఠశాల ఉబ్బరవాండ్లపల్లి యందు యంపిపి మహమ్మద్ రఫినాయక్, ఉప సర్పంచ్ డి,కె.బాబు ఆద్వర్యంలో ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విధ్యా విదానానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పలు కేసుల్లో పట్టుబడిన వాహనాలకు వేలం పాట


వేలం పాట నిర్వహిస్తున్న పోలీసులు

తలుపుల, డిశెంబర్ 31, ప్రభాతవార్తః
తలుపుల మండల వ్యాప్తంగా పలు ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు స్థానిక పోలీస్‌స్టేషన్ నందు ఎక్సైజ్ రామ్మోహన్, స్థానిక ఎస్,ఐ మక్బుల్‌బాష ఆద్వర్యంలో బహిరంగ వేలంపాట నిర్వహించారు. మొత్తం 11ద్విచక్ర వాహనాలు ఒక ఆటో, ఒక కారుకు వేలం నిర్వహించగా కారుకు వేలంలో ఎవరు ముందుకు రాక పోవడంతో ఆపేశారు. వేలంలో మొత్తం రూ. 2,43,965రుపాయలు వచ్చినట్లు తెలిపారు. ఈ మొత్తాన్ని ప్రభుత్వానికి జమ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవికాంత్, రామక్రిష్ణ, వెంట్రామిరెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## యోగివేమన జయంతిని అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం

గాండ్లపెంట, డిసెంబర్ 31, ప్రభాతవార్త:
చారిత్రాత్మకంగా ప్రసిద్ధిగాంచిన వేమన జయంతి వేడుకలను అధికారికంగా ప్రభుత్వమే నిర్వహిస్తుందని చేసిన ప్రకటన పట్ల రెడ్డి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రకటన వల్ల పలువురు రెడ్డి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రకటన పట్ల పలువురు రెడ్డి సంఘం నాయకులు శనివారం ప్రభుత్వానికి ధన్య వాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని కటారుపల్లి వేమన ఆలయంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ ముఖ్యంగా యోగివేమన జయంతి ఉత్సవాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని కొన్ని సంవత్సరాలుగా రెడ్డి సంఘం నాయకులు చేసిన కృషి నేడు ఫలించిందన్నారు. గతంలో రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్ కుమార్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి పలుమార్లు విన్నవించడం జరిగిందన్నారు. దీంతో నేడు వేమన జయంతిని ప్రభుత్వమే నిర్వహించేందుకు జారీ చేసిన ఉత్తర్వుల పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెవ్వ శ్రీనివాసరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, కొండారెడ్డి, రామాంజు నేయాండ్డి, ప్రతాప్‌రెడ్డి, రెడ్డెప్ప రెడ్డి, కేశవరె డ్డి, దాసిరెడ్డి, పాపిరెడ్డి, రాజారెడ్డి, ఉత్తమరెడ్డి, ఓబులరెడ్డి, రాజాశేఖర్‌రెడ్డి, గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం


రక్తదానం చేస్తున్న దృశ్యం

యాడికి, డిసెంబర్ 31 ప్రభాతవార్త
అనంతపురం పట్టణానికి చెందిన హర్ష (8 సం॥) తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో గుండె ఆపరేషన్ కోసం ఏ పాజిటీవ్ రక్తం అవసరమై యాడికి ఫౌండేషన్ సభ్యులను సంప్రదించారు. యాడికి గ్రామంలోని ఆసుపత్రికాలనీకి చెందిన హేమంత్‌కుమార్‌రెడ్డికు సమాచారం తెలిపారు. శశిధర్‌రెడ్డిని కూడా తిరుపతికి వెళ్లి ఇద్దరు ఏ పాజిటీవ్ రక్తాన్ని దానం చేశారు. మూడవ యూనిట్ రక్తం కోసం తిరుపతిలోని వెంకటరమణ నుండి రక్తం సేకరించారు. రక్తదానం చేసిన ముగ్గురు రక్తదాతలకు హర్ష కుటుంబసభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ అవార్డులు అందుకున్న టిఎ, ఎఫ్ఎ


అవార్డు అందచేస్తున్న దృశ్యం

యల్లనూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త
జిల్లా డ్వామా కార్యాలయంలో శనివారం డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా యల్లనూరు మండల ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ అదిల్, ఫీల్డ్ అసిస్టెంట్ హనుమంతు ఉత్తమ అవార్డులను అందుకున్నారు. వారు 2022-23 సంవత్సరం ఉపాధి పనుల్లో మెండీస్ ఎక్కువగా చేసినందుకు ఈ అవార్డులు అందుకున్నారు. అవార్డులు రావడంతో తోటి ఉద్యోగులు వారిని అభినందించారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జెడ్‌పిటిసి


భోగాతి ప్రతాప్‌రెడ్డి

యల్లనూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త
యల్లనూరు మండల ప్రజలకు, అధికారులకు, వైసిపి నాయకులు, కార్య కర్తలకు మండల జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు నూతన సంవత్సరంలో సుఖశాంతులతో మెలగాలన్నారు. ఈ ఏడాది పాడిపంటలతో సుభిక్షంగా, సుఖసంతోషాలతో వుండాలని ఆయన ఆకాంక్షి ంచారు.

## వైకుంఠ ఏకాదశి కరపత్రాల విడుదల


వైకుంఠ ఏకాదశి కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త
పట్టణంలోని పురాతన శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయంలో జనవరి 2వతేదీ వైకుంఠ ఏకాదశి పర్వదినానికి సంబంధించి న కరపత్రాలను శుక్రవారం ఆలయ కమిటీచైర్మన్ బాణా నాగేశ్వ ర్‌రెడ్డి, ఆలయ ఇఒ సుబ్రమణ్యం, కమిటీ సభ్యులు, అర్చకులు విడుదల చేశారు. ముందుగా స్వామివారి పాదాల చెంత వుంచి ప్రత్యేక పూజలు అనంతరం వాటిని ఆలయ కమిటీ సభ్యులు, శ్రీవారి భక్తులు, పురప్రజలకు అందచేశారు. హాజరైన భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు తో పాటు అన్నవరం సత్యనారాయణస్వామి ప్రసాదాన్ని ఉచితంగా అందచే యాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి, ఇఒ సుబ్రమణ్యం, ప్రధాన అర్చకులు మురళిస్వామి, కమిటీ సభ్యులు నాగిశెట్టి సంజన్న, భూమా హరి, కనకాద్రి లక్ష్మీదేవి, మధ్యాల లత, మల్లెల నారాయణమ్మ, సందేపాకుల రమాదేవి, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ


జనసేన పార్టీ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త
జనసేన పార్టీ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం స్థానిక కార్యాలయంలో ఆ పార్టీ ఇన్‌చార్జ్ కదిరి శ్రీకాంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలతో కూడిన క్యాలెండర్ ను ప్రజలకు అర్థమయ్యేలా తయారు చేశారని శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా పార్టీ ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను నాలుగు మండలాల నాయకులు పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం శ్రీకాంత్‌రెడ్డికి పుష్పగుచ్చాలు అందచేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి తాడిపత్రి నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ కమిటీ ఇన్‌చార్జ్ కెఎన్ చారి, యాడికి మండల ఇన్‌చార్జ్ సునీల్‌కుమార్, పెద్దవడుగూరు మండల ఇన్‌చార్జ్ దూద్‌వలి, గోపాల్, అయూబ్, మణికంఠ, కొండా శివ, నాగార్జున, అల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో విద్యార్థులకు బస్సు సౌకర్యం



విద్యార్థుల కోసం బస్సు ఏర్పాటు చేసిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త
పట్టణ సమీపంలోని ఆటోనగర్ లో వున్న పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల కోసం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చొరవతో బస్సు సౌకర్యం కల్పించారు. విద్యార్థులు ప్రతి రోజు పట్టణం నుండి కళాశాలకు వెళ్లేందుకు దూరం ఎక్కువ కావడంతో ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఆయన ఆర్టీసి అధికారులతో మాట్లాడి విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కల్పించారు. దీంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు కూడా బస్సు సౌకర్యం కల్పించినట్లు అయింది. ప్రతి రోజు కళాశాలకు వెళ్లే బస్సు ఉదయం 9.10 గంటలకు బస్టాండ్‌లో బయలుదేరి 9.30 గంటలకు కళాశాలకు చేరుకుంటుంది. తిరిగి సాయంత్రం 4.30 గంటలకు బస్సు కళాశాల వద్ద బయలుదేరి 4.50 గంటలకు బస్టాండ్‌కు చేరుకుంటుంది. ఎన్నో ఏళ్లుగా కలగా వున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల కల నెరవేర్చిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి, ఆర్టీసి అధికారులకు కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీరంగనాథస్వామికి ప్రత్యేకపూజలు


శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగ నాథస్వామిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త
మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసం పురస్కరించుకుని ఉదయం స్వామి వారికి సుప్రభాతసేవ, అభిషేకం, తిరుప్పావైసేవాకాలంతో పాటు సహస్ర తులసిదళార్చన, నివేదన, శాత్తుమొరై, మహా మంగళహారతి తదితర పూజలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడి సాయిబాబా ఆలయాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు ఉదయమే తరలి వచ్చి జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నా రు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీం పాల్గొన్నారు.

## ఉపాధి క్షేత్ర సహాయకునికి ఉత్తమ అవార్డు


ధనుంజయకు ప్రశంసాపత్రం అందచేస్తున్న పిడి వేణుగోపాల్‌రెడ్డి

యాడికి, డిసెంబర్ 31 ప్రభాతవార్త
మండలంలోని యాడికి పంచాయతీ ఉపాధి క్షేత్ర సహాయకునిగా విధులు నిర్వహిస్తున్న ధనుంజయకు ఉత్తమక్షేత్ర సహాయకుడిగా ప్రశంసా పత్రాన్ని పిడి వేణుగోపాల్‌రెడ్డి శనివారం అందచేశారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో మండలంలోని క్షేత్ర సహాయకుల్లో అటు అధికారులు, ఇటు కూలీలకు పనులు చేస్తూ చేయిస్తూ అత్యుత్తమ సేవలు అందించిన ధనుంజయకు అనంతపురంలోని జాతీయ ఉపాధి హామి పథకం కార్యాలయంలో పిడి వేణుగోపాల్‌రెడ్డి, ఎపిడి వెంకటరత్నం, ఎపిఒ రమేష్, తదితర అధికారుల చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందచేశారు.

## అందరి ఆత్మీయుడు అనారోగ్యంతో మృతి


మృతి చెందిన అనాథ

యాడికి, డిసెంబర్ 31 ప్రభాతవార్త
మండలంలోని రాయలచెరువు గ్రామంలోని చందన రైల్వేగేటు సమీపంలోని పాత కళ్యాణమండపం వద్ద గత కొన్ని సంవత్సరాలుగా మతిస్థిమితం లేని అందరి ఆత్మీయుడు శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రజలు పెద్దఎత్తున అక్కడికి చేరుకుని నివాళులు అర్పించారు. దాదాపు 30 సంవత్సరాల క్రితం హిందీభాష అనర్గళంగా మాట్లాడుతూ పిచ్చిపిచ్చిగా తిరుగుతూ అందరిచేత పిచ్చోనిగా ముద్ర వేసుకున్న అతను రానురాను మాట్లాడడం మానేశాడు. అవసరం మేరకు తింటూ మిగిలిన ఆహారాన్ని మూగ జీవాలకు పెట్టే గుణం స్థానికులకు బాగా నచ్చింది. అతని వద్దకే ఆహారం అందచేసే ప్రజలు ఆయన మృతి చెందాడన్న విషయం తెలుసుకుని ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఘనంగా అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తలారి నాగేష్, రంగా, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాకుండా కాపాడండి

యాడికి, డిసెంబర్ 31 ప్రభాతవార్త
మండలంలోని రాయలచెరువు గ్రామంలో సర్వేనెంబర్ 258-ఎలోని 2.85 ఎకరాలు, 258-బిలో 0.13 సెంట్ల ప్రభుత్వ భూమిని రాయలచెరువుకు చెందిన ఓ వ్యక్తి కబ్జా చేశాడని దానిని కాపాడాలంటూ శనివారం మాజీ ఎంపిపి రంగయ్య మరికొందరు తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. రాయలచెరువులోని పై సర్వేనెంబర్లు ఈతవనం పొరంబోకు (ప్రభుత్వ స్థలము) అని గ్రామస్తులకు, రెవెన్యూ అధికారులకు కూడా తెలుసని అయితే సదరు భూమిలో అక్రమంగా మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వ స్థలాన్ని చదును చేయడమే కాకుండా అందులోని చెట్లను నరికారని వారు పేర్కొన్నారు. ఇలా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి వారు తహశీల్దార్‌ను తెలియచేశారు. వినతిపత్రం అందచేసిన వారిలో నాగమునిరెడ్డి, రామానాయుడు, శేఖర్, హుసేన్‌వలి, తదితరులు వున్నారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వాముల ఇరుముడి వేడుకలు

అమడగూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త
మండలంలోని ఏ.కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామంలో శనివారం అయ్యప్పమాలదారులు దాదాపు 40 మంది బిల్లురు సత్యమప్పగురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడులు ధరించి శబరిమలకు బయలుదేరి వెళ్లారు. శబరిమల యాత్రకు బస్సు సౌకర్యం కల్పించిన మాజీ జెడ్‌పిటిసి పొట్టా పురుషోత్తంరెడ్డి, అయ్యప్పమాలదారులు మణికంఠ, అనిరుద్, జశ్వంత్, కన్నెస్వాములు శశికుమార్, శివకృష్ణ, గంగులప్ప, పవన్‌కుమార్, క్రిష్టప్ప, రాజు, రమణప్ప, దేరంగుల వెంకటస్వామి, చౌడప్ప, పగడాల శ్రీనివాసులు, వల్లిపి వెంకటస్వామి, భార్గవ్, మంజుల రామాంజులు, జరిపిటి రామాంజులు, వల్లిపి రంగా, అశోక్, మేమనారి గోవిందపల్లి మారప్ప, మల్లి, ఎంపిటిసి పెద్దప్పయ్య, జరిపిటి అమర, గ్రామస్తులు పాల్గొన్నారు.


ఇరుముడి కట్టుకున్న అయ్యప్పమాలదారులు

